క్లుప్తంగా

శ్రీబాలాత్రిపుర సుందరీ దేవిగా కుంకుళ్లమ్మ

ద్వారకాతిరుమల: శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవిగా క్షేత్ర దేవత శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారు సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. జపమాలను పట్టుకుని దర్శనమిచ్చే ఈ తల్లిని బ్రహ్మచారిణిగా ఆరాధిస్తాం. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం రోజు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ అలంకరణ భక్తులకు కనువిందు చేసింది.

వర్జీనియా రైతుల హర్షం

కొయ్యలగూడెం: వర్జీనియా పొగాకుకి గిట్టుబాటు ధర లభిస్తుండడంతో రైతాంగం సోమవారం వేలం కేంద్రం వద్ద హర్షం వ్యక్తం చేశారు. వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు కాకర్ల నంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలతో వర్జీనియా పొగాకు ధర రైతుకు ఉపశమనం కలిగిందన్నారు. ఎస్ఎల్ఎస్ ప్రాంతంలోకి వచ్చే సరికి కిలోకు రూ.430 ధర రావడం హర్షణీయమన్నారు. రైతు ప్రతినిధులు ఎస్కే సయ్యద్ బాజీ (సైదులు), నూనె నాగు, ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు, యాగంటి సుధాకర్, వుద్దండం హర్షతదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ



శ్యామల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

లింగపాలెం: వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శి, కలరాయనగూడెం సర్పంచ్ చల్లగుళ్ల రవిబాబు తల్లి శ్యామల ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయన నివాసంలో సోమవారం శ్యామల చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి మోరంపూడి జగన్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు నూతులపాటి శ్రీనివాస్, ముళ్ళపూడి సుమన్ తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

టి.నరసాపురం: కేతిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం మండలంలో నిర్వహించింది. ఇటీవల తెడ్లం గ్రామానికి చెందిన పెరవలి సరోజిని, శీలం పెద్దింట్లు అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కేతిరెడ్డి సీతారామ రెడ్డి, చంద్రకాంతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కేతిరెడ్డి వీరారెడ్డి (చినబాబు) మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

కొయ్యలగూడెం: ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు మంజూరు చేయాలంటూ సీపీఎం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలోని ఎండిఓ కె.కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు, ఎస్కే సుభాషిని, శివ శంకర్రావు, యు.ప్రభాకర్‌రావు, టి.లక్ష్మి, అంకం రాజు. పట్నాల దుర్గారావు, పట్నాల కుమారి, డి.లక్ష్మి, డి.కుమార్‌రాజ్, డి.లక్ష్మీ రత్నకుమారి, కరుణ కుమారి, దువ్వారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాయకపోడు కులస్తులను ఎస్టీలుగా గుర్తించాలి

కామవరపుకోట: నాయకపోడు కులస్తులను ఎస్టీలుగా గుర్తించాలని నాయకపోడు కులస్తులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎలీసాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయక పోడు కులస్తులు ఎస్టీ సర్టిఫికెట్ల కోసం నిరంతరం పోరాడుతున్నప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి నాయక ఎస్టీ సర్టిఫికెట్ ఇచ్చేంత వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు. అంక్యం రాంబాబు, గోదుమ మధుబాబు, మెరుగు నరసింహారావు, రాధాకృష్ణ, మురళి, దుర్గారావు, బింగేసు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

జంగారెడ్డిగూడెం: పట్టణం, మండలంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా అమ్మవార్ల ఆలయాలతో పాటు, పలు కూడళ్లల్లో పందిళ్లు వేసి ఉత్సవ కమిటీలు అమ్మవార్లను నెలకొల్పి ఉత్సవాలను ప్రారంభించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా డాంగేనగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మానవత మూర్తి, వీరవల్లి సోమేశ్వరరావు, గగ్గల కిరణ్, జెట్టి ఆదిత్య, నేకూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, శేషారెడ్డి, ఎస్కే రఫీ, బుల్లితెర నటుడు బాషా, నాగరాజు, రాజు, భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బత్తిన చిన్న, వైఎస్సార్ సీపీ నాయకులు, భవానీలు, భక్తులు పాల్గొన్నారు. ములగల్లంపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులు ఘంటసాల గాంధీ కుటుంబ సభ్యులతో సహా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాడవాడలా దసరా ఉత్సవాలు

పట్టణంలోని దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జంగారెడ్డిగూడెం గ్రామ దేవత గంగానమ్మ, బాలాత్రిపుర సుందరి అలంకరణలో పూజలందుకున్నారు. తొలి రోజు 200 మందికి పైగా మహిళలు కలశాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా వచ్చారు. వగ్గాల పుల్లారావు, విజయదుర్గ దంపతుల కలశ స్థాపనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రసాదాలను కేసనపల్లి రంగారావు, రత్నకుమారి, బొమ్మా రామారావు అండ్ సన్స్ అందజేశారు. అమ్మవారిని అల్లూరి రామకృష్ణ, పీపీఎస్ చంద్రరావు దర్శించుకున్నారు. చందన బ్రదర్స్ అమ్మవారికి పట్టు చీర సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ కలగర వీర్రాజు పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. గంగానమ్మ దివ్య సన్నిధికి శ్రీనూకాలమ్మ ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు), రామలక్ష్మి, ఆలయ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు, రమాదేవి దంపతుల సారథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనూకాంబిక సేవా బృందం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించారు. నూకాలమ్మ ఆలయంలో బంగారు సూర్యనారాయణ, శివలక్ష్మి దంపతులు, కారింగుల రామకృష్ణమూర్తి, శ్రీరామనాగరత్నం దంపతులతో కలశస్థాపన నిర్వహించారు. సాయంత్రం బాలాకుమారి పూజ ప్రధానార్చకులు కొళ్లకూరి శంకర్ మహేష్ శర్మ నిర్వహించారు. ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో గోపూజతో దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతుల ఆధ్వర్యంలో రజత పుష్పాలతో కుంకుమార్చన నిర్వహించారు. మారిశెట్టి అంజనకుమార్ దంపతులు, మారిశెట్టి సత్యనారాయణ దంపతులు, దూసనపూడి ఏడుకొండలు దంపతులు, యర్రం ఉదయ్‌కుమార్ దంపతులు విజయదుర్గమ్మకు పూజాధికాలు నిర్వహించారు. వాసవీ ఆలయంలో అమ్మవారికి పట్టుచీరను కర్పూరం నారాయణ రావు, ప్రసాదాలను డి.పుల్లారావు దంపతులు, వి.సాయినగేష్ దంపతులు అందించారు.

పెరుగ్గూడెంలో దసరా మహోత్సవం



జంగారెడ్డిగూడెం: ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ



జంగారెడ్డిగూడెం: బాలాత్రిపుర సుందరిగా గంగానమ్మ



చింతలపూడి: రాజరాజేశ్వరి అమ్మవారు



ద్వారకాతిరుమల: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మాజీ ఎమ్మెల్యే బాలరాజు దంపతుల ప్రత్యేక పూజలు



శివాలయం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దంపతులు

బుట్టాయగూడెం: దేవీ నవరాత్రులు ప్రారంభమైన సందర్భంగా శివాలయంలో కొలువైన త్రిపుర సుందరి అమ్మవారి గుడి వద్ద సోమవారం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు, ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ ప్రతిమను ఆలయ ప్రాంగణంలో మూడుసార్లు ప్రదక్షిణలు చేసి అనంతరం నవరాత్రి పూజలకు ఏర్పాటు చేశారు.



బుట్టాయగూడెం: ప్రత్యేక అలంకరణలో గుబ్బల మంగమ్మ

ఏజెన్సీలో దసరా ఉత్సవాల ప్రారంభం

ఏజెన్సీప్రాంతంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బుట్టాయగూడెంలోని త్రిపుర సుందరీ సమేత కామేశ్వరస్వామి వారి ఆలయం, రెడ్డిగణపవరం కనకదుర్గమ్మ ఆలయం, బుట్టాయగూడెంలోని త్రిశక్తి పీఠంతోపాటు గ్రామాల్లో ప్రత్యేకంగా కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేసి భక్తులు ఉత్సవాలను ప్రారంభించారు. అదేవిధంగా గుబ్బల మంగమ్మ గుడి వద్ద కూడా ఈ ఉత్సవాలను ప్రారంభించారు.

టి.నరసాపురం: దసరా ఉత్సవాలు మండలంలో వాడవాడలా సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి విగ్రహాలను దేవాలయాల వద్ద నెలకొల్పి ఈ నవరాత్రి ఉత్సవాలను కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామాలు లైటింగ్‌లు అలంకరణలతో అలరిస్తున్నాయి. ప్రధానంగా టి.నరసాపురం కనకదుర్గ ఆలయం వద్ద, గీత మందిరం వద్ద, తిరుమలదేవిపేట, బొర్రంపాలెం, అప్పలరాజుగూడెం తదితర గ్రామాల్లో దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.

మహాలక్ష్మీదేవి అలంకరణలో కనకదుర్గమ్మ

కొయ్యలగూడెం: దేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారు జాము నుంచి అమ్మవార్ల ఆలయాల్లో విశేష పూజలు అర్చనాది కార్యక్రమాలు నిర్వహించారు. కొయ్యలగూడెం, బయ్యన్నగూడెం జిల్లాలోని శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ, మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. బయ్యనగూడెంలోని దుర్గమ్మ ఆలయం వద్ద సరిపల్లికి చెందిన విద్యార్థులు దేవతామూర్తుల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద వికాస తరంగాన్ని భక్త బృందం లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. పద్దెనిమిది పంచాయతీల పరిధిలోని కనకదుర్గమ్మ, గ్రామదేవతలు, అమ్మవార్ల ఆలయాలు దసరా మహోత్సవాలతో శోభిల్లాయి. అంకాలగూడెం, కన్నాపురం, పులివాగు, యర్రంపేట, శివాలయాలలో అమ్మవార్లను ప్రత్యేకంగా ప్రతిష్టించి పూజలు నిర్వహించారు.

మందిరాల్లో కొలువుతీరిన దుర్గాదేవి విగ్రహాలు

ద్వారకాతిరుమల: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారు జాము నుంచి అమ్మవార్ల ఆలయాలకు భక్తుల రాక మొదలైంది. దీంతో ఆలయాల్లో సందడి నెలకొంది. అందులో భాగంగా స్థానిక రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు దుర్గాదేవి విగ్రహాన్ని లక్ష్మీపురం ఆలయం నుంచి అట్టహాసంగా క్షేత్రంలోకి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద నిర్మించిన మందిరంలో నెలకొల్పారు. క్షేత్రపాలకుని ఆలయంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారికి అర్చకులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండప ఆవరణలోని ఆలయంలో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు వాసవి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు.

శరన్నవరాత్రి మహోత్సవాలు

పోలవరం రూరల్: శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా దేవాలయాలు విద్యుత్ అలంకరణలతో ముస్తాబయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలవరం గ్రామంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహిళలు 108 కలశాలతో పూజలు నిర్వహించారు.

విశ్వనాథ మఠంలో..

చింతలపూడి: సుప్రసిద్ధ విశ్వనాథ మఠంలో సోమవారం నుంచి శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా పండుగను పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు విశ్వనాథ మఠం ఫిట్ పర్సన్ కె.శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మఠంలో జరిగే ముఖ్యమైన కార్యక్రమాలను గురించి వివరించారు. విశ్వనాథమఠం అర్చకులు బ్రహ్మశ్రీ కోట శ్రీనివాసకుమార శర్మ వారిచే శ్రీచక్రనవావరణార్చనలు, సుహాసినీ పూజ,హవనములు నిర్వహించబడతాయని, బ్రహ్మశ్రీ కేతముక్కల వెంకటేశ్వర శర్మ నిత్య పూజాధికాలు, సహస్ర కుంకుమార్చనలు నిర్వహిస్తారని తెలిపారు.



టి.నరసాపురం: అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



కొయ్యలగూడెం: దేవతామూర్తుల వేషధారణలతో విద్యార్థులు



జంగారెడ్డిగూడెం: దుర్గమ్మ సన్నిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు జెట్టి, తదితరులు



జంగారెడ్డిగూడెం: అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

మర్యాదపూర్వక కలయిక

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాథరావును ఇటీవల పదవులు పొందిన వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి రాపోలు భావన రుషి, బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కనికళ్ల ప్రసాద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని జెట్టి అభినందిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రుషి, ప్రసాద్ మాట్లాడుతూ మా రాజకీయ ప్రస్థానం వైఎస్సార్ సీపీలో కార్యకర్తగా మొదలైందని, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడమే మా లక్ష్యమని తెలిపారు. భావన రుషి, కనికళ్ల ప్రసాద్‌లను అభినందించిన వారిలో వైఎస్ఆర్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర, కర్పూరం గవరయ్య గుప్త, ముప్పిడి శ్రీను, జెట్టి ఆదిత్య, ముప్పిడి అంజి, కౌన్సిలర్ ఉగ్గం దుర్గాప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిప్పాడ వెంకన్న, వీరవల్లి సోమేశ్వరరావు, చిత్తపురి శేఖర్, గుబ్బల అబ్బాస్, యువజన విభాగ అధ్యక్షులు నెకూరి కిషోర్, బూత్ కమిటీ అధ్యక్షులు కాసర శేషారెడ్డి, మహమ్మద్ ఖబీర్ తదితరులు ఉన్నారు.



భావన రుషి, కనికళ్ల ప్రసాద్‌లను అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

విద్యుత్ లైన్ ఏర్పాటుపై సర్వే

కుక్కునూరు: విలీన మండలాలకు కరెంట్ కష్టాలు తీర్చేందుకు ముందడుగు పడింది. రాష్ట్ర విభజన అనంతరం కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు ఏపీలో విలీనం చేయడంతో ఈ రెండు మండలాలకు జంగారెడ్డిగూడెం నుంచి మైసన్నగూడెం, పి.నారాయణపురం, రాచన్నగూడెం, వేలేరుపాడు సబ్‌స్టేషన్లను దాటుకొని కుక్కునూరు చేరేది. ఈ లైన్ అటవీ ప్రాంతం మధ్య నుంచి రావడంతో మధ్యలో ఎక్కడ ఏ చిన్న ఆటంకం వచ్చినా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు విద్యుత్ నిలిచి పోయేది. దీంతో సాక్షి దినపత్రికలో ఏప్రిల్ 20వ తేదిన విలీన మండలాల్లో కరెంట్ కష్టాలు శీర్షికన అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఎటపాక మండలం నుంచి గోదావరి మీదుగా కుక్కునూరు మండలానికి విద్యుత్ అందించేలా టవర్లు ఏర్పాటు చేయాలని కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. డిస్కం అధికారులు రిపోర్ట్‌ను ట్రాన్స్‌కో అధికారులకు నివేదించినట్టు సమాచారం. సోమవారం రాజమండ్రి నుంచి వచ్చిన ట్రాన్స్ కో సర్వేయర్లు గోదావరి నదిపై సర్వే నిర్వహించారు. ఈ మేరకు విద్యుత్ కష్టాలు తీరతాయని విలీన మండలాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



గోదావరి నదిపై సర్వే చేస్తున్న ట్రాన్స్ కో సర్వేయర్లు

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

పోలవరం రూరల్: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామంలో సర్పంచ్ మైగాపుల విజయదుర్గ అధ్యక్షతన స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పూడి వెంకటరావు, మైగాపుల దుర్గాప్రసాద్, నూకల నాగేశ్వరరావు, కరిబండి నాగరాజు, బొరగం వెంకటలక్ష్మి, వైద్యాధికారి సుష్మ, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

జంగారెడ్డిగూడెం: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉండొచ్చని వైద్యులు సౌజన్య, ఉదయ్‌కుమార్ అన్నారు. లక్కవరంలో స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పరిశిన నాగిరెడ్డి, విజ్జు వెంకటస్వామి నాయుడు, కోనే సుబ్బారావు, విజ్జు గంగాభవానీ, పోతన లీలావతి, సీహెచ్‌వో టి.మణి, హెచ్ఎస్ సాంబశివరావు, హెచ్ఎ ఎస్కే ఖాదర్‌బాబు, ఏఎన్ఎం నాగలక్ష్మిలు పాల్గొన్నారు.



పోలవరం రూరల్: కొత్తపట్టిసీమ గ్రామంలో మహిళలకు పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

బుట్టాయగూడెం: మండలంలోని గురుగుమిల్లి, గుళ్లపూడి గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణమాసం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సీడీపీఓ యూవీ పద్మావతి పాల్గొని పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి దోదహపడుతుందని చెప్పారు. గర్భధారణ నుంచి శిశువు జన్మించే వరకూ పౌష్టికాహారం ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. సూపర్‌వైజర్ వై.వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతన బకాయిలు విడుదల చేయాలి

కుక్కునూరు: హమాలీల మూడు నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సోమవారం హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట జీసీసీ ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోదావరి వరదల నేపథ్యంలో రేషన్ షాపులకు జూన్ నుంచి సెప్టెంబర్ వరకు స్టాక్‌ను ముందే తరలించారు. ఆ తోలకాలకు సంబంధించిన బిల్లులను హమాలీలకు ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, హమాలీ యూనియన్ సభ్యులు కారం రమేష్, కడారి తిరుపతయ్య, తిరోజుల సురేష్, సాయిరాం, వెంకటేష్, విక్రమ్, లక్ష్మణ్, వెంకట్రావు, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న హమాలీలు

పొగాకు రైతులకు కరెంట్ కష్టాలు

బుట్టాయగూడెం: మండలంలోని కొమ్ముగూడెంలో రైతులకు శనివారం కరెంట్ కష్టాలు వెంటాడాయి. పొగాకు నారుమడులు సిద్ధం చేసుకున్న రైతులు అందులో పనిచేసేందుకు కూలీలను ఏర్పాటు చేశారు. అయితే ఉదయం నుంచి త్రీఫేజ్ కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో నీటి సరఫరా లేక రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. వచ్చిన కూలీలు ఖాళీగా ఉండడంతో రైతులు లబోదిబోమన్నారు. అయితే సంబంధిత విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి విద్యుత్ అంతరాయానికి గల కారణాలు అడుగగా సిబ్బంది ధర్నాకు వెళ్లారని సమాధానం చెప్పినట్లు రైతు కలగర నాని తెలిపారు. సుమారు 20 మంది కూలీలను ఏర్పాటు చేసుకున్నానని సుమారు రూ. 20 వేల వరకూ కరెంట్ లేక నష్టపోవాల్సి వచ్చిందని నారుమడులకు నీరులేక ఎండిపోయే పరిస్థితి నెలకొందని నాని తెలిపారు.



కొమ్ముగూడెంలో పొగాకు నారుమడుల వద్ద నీటి కోసం ఎదురు చూస్తున్న రైతులు

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



కొయ్యలగూడెం: శిబిరంలో పాల్గొన్న వైద్యులు



టి.నరసాపురం : వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

టి.నరసాపురం: ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం బండివారిగూడెం పంచాయితీ సర్పంచ్ నాళం టిరీషా అన్నారు. బండివారిగూడెం ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎన్.టిరీషా ప్రారంభించగా, మండల వైద్యాధికారి జె. కల్పనారాణి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీహెచ్‌కె రాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేదాంతపురంలో..

కొయ్యలగూడెం: వేదాంతంతపురంలో సోమవారం బయ్యనగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సర్పంచి గేలం త్రివిక్రమ సోమరాజు ప్రారంభించారు. వైద్యాధికారి గీతారాణి, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి టి.శ్రీను, సూపర్‌వైజర్లు బాషా, మరియమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు వినోద్ కుమార్, రవితేజ, యువరాజు, ఏఎన్ఎం మాణికుమారి, గంగాదేవి, పాల్గొన్నారు.

సంక్షిప్తం..

దళితులకు సాగు పట్టాలు ఇవ్వాలి

లింగపాలెం: తోచలకరాయుడుపాలెం గ్రామ దళిత సాగుదారులకు సాగు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని దళిత సేన నాయకులు కోరారు. ఏలూరు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌లో ఆ మేరకు డీఆర్‌వో విశ్వేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. దళిత సేనవ్యవస్థాపక అధ్యక్షుడు జుజ్జువరపు రవిప్రకాష్ మాట్లాడుతూ తోచలకరాయుడుపాలెం గ్రామంలోని సర్వే నంబర్ 37-1 లో సుమారు 8.16 ఎకరాల భూమిని 15 దళిత కుటుంబాలు 50 సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవిస్తున్నారన్నారు. ఈ భూములకు సాగు పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఏలూరు జిల్లా దళిత సేన ఇన్‌చార్జి బూల్లా రవికుమార్, కృష్ణా జిల్లా దళిత సేన ఇన్‌ఛార్జ్ భూసే అనిల్ కుమార్, గుడివాడ పట్టణ దళిత సేన ఉపాధ్యక్షులు సుజన్ పాల్గొన్నారు.

పాము కాటుతో కుక్క మృతి

ద్వారకాతిరుమల: శ్రీవారి కొండపై దేవస్థానం సిబ్బంది క్వార్టర్స్‌లో ఆదివారం రాత్రి పాము కాటుకు గురై హచ్ కుక్క మృతి చెందింది. దేవస్థానం డ్రైవర్ విజ్జురోతి శ్రీనివాస్ కుక్కను ఇంటి ఆవరణలో కట్టి ఉంచాడు. అందరూ నిద్రపోతున్న సమయంలో కుక్క అరవడం మొదలు పెట్టింది. దీంతో శ్రీనివాస్ బయటకు వచ్చి చూసే సరికి కుక్క కింద పడి నురగలు కక్కుతూ కొట్టుకోవడం కనిపించింది. పశు వైద్యశాలకు తరలించే లోపే అది మృతి చెందింది. కాలి తొడ భాగంపై ఉన్న రక్తపు గాట్లను బట్టి శునకాన్ని పాము కరిచిందని గుర్తించారు.

జీఎస్టీ తగ్గుదలపై హర్షం

జంగారెడ్డిగూడెం/బుట్టాయగూడెం: జీఎస్టీ సంస్కరణలు అమలవుతున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు బీజేపీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు తాటికొండ సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ట్రైకార్ చైర్మన్ బొగరం శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపు మెగా జాబ్‌మేళా

జంగారెడ్డిగూడెం: శ్రీరామచంద్ర గ్రూప్ సంస్థలు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు శ్రీరామచంద్ర గ్రూప్ సంస్థల చైర్మన్ బీవీ కృష్ణారావు తెలిపారు. పట్టణంలోని శ్రీరామచంద్ర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. జాబ్‌మేళాలో 15 కంపెనీలు పాల్గొంటాయన్నారు. అప్లాండ్‌లోని ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ చదివిన అభ్యర్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. వీవీఎస్ జగదీష్‌కుమార్, కె.రమేష్, ఎం.ఉమ, సూర్యకుమారి, ఎ.బోస్, టి.బిందు, ఎం.రాధిక, మోనిక పాల్గొన్నారు.